18న నియోజకవర్గ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఈ నెల 18న కొనకనమిట్లలో జరగనున్న నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి అధ్యక్షులు దేవేంద్ల శ్రీనివాస్ మార్కాపురం సీపీఐ ఇన్‌ఛార్జ్ అన్యానాశ్రయాలు పిలుపునిచ్చారు శుక్రవారం రాత్రి మండలంలోని మంగాపురంలో జరిగిన సీపీఐ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పివి కొండయ్య సీపీఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు నాయకులు వెంకటనారాయణ రెడ్డి తిరుపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మరియు హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి సహకారంతో ఎలికవారిపల్లి, కిచ్చంపల్లి గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు ఇంటింటికి వాటర్ సప్లయ్ వాటికి 40 లక్షలు రూపాయల వ్యయంతో తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్‌ఛార్జ్ కస్తాల బాలాజీ మరియు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో శాంక్షన్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించడం జరిగింది. సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, ఎలుక తిరుపతయ్య, వెంకట కొండయ్య, గ్రామ ప్రజలు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుపానుపై అప్రమత్తం



- ఇప్పటికే జిల్లాపై తుపాను ప్రభావం
- మత్స్యకారులకు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు
- 4,5 తేదీల్లో పాఠశాలలకు సెలవు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- తీర, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మిచౌంగ్ తుపానుపై అధికారులను ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-ఒంగోలు : మిచౌంగ్ తుఫాను వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ మరియు ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యోగులెవరికీ సెలవులు ఇవ్వకుండా యంత్రాంగం మొత్తాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ తుఫాను ప్రభావం, వివిధ జిల్లాలలోని పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి శనివారం కోస్తా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్రీ. కె.శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం సన్నద్ధమైన తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. అనంతరం వివరాలను కలెక్టర్ మీడియాకు తెలిపారు. మిచౌంగ్ తుఫాను నెల్లూరు - మచిలీపట్నం మధ్య 5వ తేదీన తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు చెప్పారు. తీరాన్నిదాటే సమయంలో గంటలకు 90-105 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించినందున రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత శాఖలను అప్రమత్తం చేశామన్నారు. అవసరమైన ప్రొక్లెయిన్లను అందుబాటులో ఉంచామన్నారు. త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా నీటి ట్యాంకులను ముందస్తుగానే నింపి పెట్టుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

పాఠశాలలకు సెలవు :-

ఈ నెల 4,5 తేదీలలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. నాలుగో తేదీ అర్ధరాత్రి నుంచి ఐదో తేదీ మధ్యాహ్నం వరకు ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ శాఖ డి.పి.ఎం. ఆధ్వర్యంలో కలెక్టరేట్లో 24 గంటలూ పనిచేసేలా 1077 నెంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

తీర, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి :-

జాలర్లు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా మత్స్య శాఖ ద్వారా శుక్రవారం రాత్రి నుంచే హెచ్చరికలు జారీ చేశామన్నారు. మత్స్యకార గ్రామాలలోని స్థానిక పెద్దల సహకారం కూడా తీసుకుని తుఫాను తీవ్రతపై జాలర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తుఫాను తీరానికి సమీపిస్తున్న సమయంలో సముద్ర నీటి మట్టం సుమారు ఒకటిన్నర మీటరు పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తీరప్రాంత మండలాలలో సురక్షితంగా ఉన్న 27 తుఫాను షెల్టర్లను వినియోగించు కోబోతున్నట్లు చెప్పారు. వీటిలో కొత్తపట్నం మండలంలో 15 ఉన్నాయన్నారు. తీరప్రాంత మండలాలతోపాటు సమీప మండలాలలోని ప్రజలకు డిసెంబరు నెలకు సంబంధించిన రేషన్ సరుకులను యుద్ధప్రాతిపదికపైన అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు నగరంలోని పోతు రాజు కాలువ వెంట మరియు ఇతర చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువ వెంట మరియు ఇతర లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను కూడా ప్రత్యేక షెల్టర్లకు తరలించి తుఫాను తీవ్రత తగ్గే వరకు అవసరమైన ఆహారం కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల నిర్వహణ, తుఫాను సంబంధిత ఖర్చుల కోసం టి.ఆర్.-27 క్రింద వినియోగించు కోవడానికి జిల్లాకు ఒక కోటి రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

2500 హెక్టార్లలో కోత దశలో వరి :-

జిల్లాలో 2500 హెక్టార్లలో వరి పంట కోత దశకు వచ్చిందని, నష్ట నివారణపై రైతులకు జాగ్రత్తలు సూచించామని కలెక్టర్ చెప్పారు. ఈ తుఫాను వల్ల పంటలకు నష్టం వాటిల్లితే తక్షణమే అంచనా వేసి బాధితులకు పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. సి.ఎస్. నిర్వహించిన సమావేశంలో డి.ఎం. హెచ్.ఓ. శ్రీమతి రాజ్యలక్ష్మి, ఏ.పి.సి.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, డి.పి.ఓ నారాయణ రెడ్డి, మత్స్యశాఖ జె.డి. చంద్ర శేఖర్ రెడ్డి, డి.టి.సి. ఆర్. సుశీల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఆర్అండ్‌బి ఎస్.ఈ. దేవానందం, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, విపత్తుల శాఖ డి.పి.ఎం. మాధురి, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, పశుసంవర్థక శాఖ డి.డి. కాలేషా, ఒంగోలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఇఇగా దాశరధి శర్మ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : డివిజన్ గృహ నిర్మాణ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇఇ)గా దాశరథి శర్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌లు మెగా కంప్లీషన్ డ్రైవ్ మీద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి నాటికి 5 లక్షల గృహాలను ప్రారంభించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అదేశించటం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా మార్కాపురం డివిజన్ పరిధిలో 6,669 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్ణయిం చటం జరిగిందని తెలిపారు. ఈ గృహాలను పూర్తి చేసేందుకు మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలని సహాయక ఇంజనీర్లను ఆదేశించారు. శనివారం డివిజన్ కార్యాలయంలో ఉప కర్యనిర్వహక ఇంజనీర్లకు అసిస్టెంట్ ఇంజనీర్లకు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం డిఈ పవన్ కుమార్, గిద్దలూరు డిఈ ఖదీర్ బాషా, వై పాలెం డిఈ సురేష్ మరియు సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు దివ్యాంగుల సంస్థ భరోసా

విశాలాంధ్ర-కనిగిరి : తల్లిదండ్రులు లేని అనాధ చిన్నారులకు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అండగా నిలిచింది. కనిగిరి 9వ వార్డు మసీద్ బజారులో షేక్ మున్ని అనే మహిళ అనారోగ్యంతో మరణించడంతో ఆమెకు ఉన్న ఇద్దరు పిల్లలు షేక్ నజియా, నాగూర్ భాషలకు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొసపాటి నరసయ్య చిన్నారులకు బట్టలు నగదు అందజేశారు. కాశిరెడ్డి కాలనీకి చెందిన మరో అనాధ కల్వకోటి అంకయ్యకు బట్టలు, నగదు అందజేశారు. చిన్నారులను మానసికంగా కృంగిపోవద్దని మనో ధైర్యంగా అక్షరమే ఆ విధంగా మలుచుకొవాలని, ఆదర్శంగా జీవించాలని అన్నారు. ఈ చిన్నారులకు సమాజం అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరి వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ సభ్యులు షేక్ నాగూర్ బి, మద్దిశెట్టి భారతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం గుడిపాడు సచివాలయం పరిధిలో కోచెర్ల మల్లికార్జున ఇటీవల సహజంగా మరణించారు. వైయస్సార్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చుల కోసం రూ.10వేలు గుడిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్రరెడ్డి నామిని కోచెర్ల శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

నేడు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ప్రధమ మహాసభ

విశాలాంధ్ర-కనిగిరి : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్లోని కనిగిరి పొదిలి సబ్ డివిజన్స్ ప్రథమ మహాసభ ఆదివారం కనిగిరిలో జరుగుతుందని రాష్ట్ర సహాయ కార్యదర్శి మీరావలి శనివారం తెలిపారు. ఈ ప్రథమ మహాసభలో ఉద్యోగం ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు భవిష్యత్తు కార్యాచరణ పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. నూతన బ్రాంచ్ ఏర్పాటుతో భద్రతా పాటు ఉద్యోగుల ప్రణాళికకు వంద రూపాయలు అని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గుండ్రేడ్డి పల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో వైసీపీని టీడీపీలో చేరిన దూదేకుల నరసింహులు, జమాల్, సిద్దయ్య, పెద్ద జమాల్, చిన్న జమాల్, కాశయ్య, ఉస్సేన్, నరసింహులు, బుడ్డోడు, పాశ్చవలి, రెండవ జమాల్, జమాల్ మరియు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్త్రీల మీద హింసకు తావులేదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని స్త్రీల మీద హింసకు తావు లేదని వైకేపీ ఏ పీ.యం ఎం. హనుమంతరావు అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో శనివారం గ్రామ సంఘ అధ్యక్షులు, వివో ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా ఉద్యోగాలలో ప్రస్తుత ప్రభుత్వం పురుషులతో పాటు స్త్రీలకు సమానంగా ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకెపి సీసీ లు మోహనరావు, గురవయ్య, డేవిడ్, అకౌంటెంట్ మార్తమ్మ, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలో రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-శింగరాయకొండ : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల మీద హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని టీడీపీ అధికారంలోకి రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే స్వామి పేర్కొన్నారు. శనివారం శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటిని నిర్లక్ష్యం చేసి రాజకీయంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన పార్టీ టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి గడపకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే పిలుపుతో ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల శింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు చందానిబాషా, కూనపురెడ్డి సుబ్బారావు, బ్రహ్మయ్య, పాకల సర్పంచి చంద్రశేఖర్, గాలి హరిబాబు, చౌదరి, శ్రీను, శ్రీనివాసులు, మల్లికార్జున, బాబు రావు, నాగేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

9 లోగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల 9వ తేదీలోగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కుక్కమూడి దాసు అన్నారు. మండలంలోని 84,85, 86,87,88,89 పోలింగ్ స్టేషన్లను ఆయన శనివారం పరిశీలించారు. కొత్తగా ఓటుహక్కు పొందడానికి ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, చనిపోయినవారిని తొలగించడానికి ఫారం..7, పేర్లు,వయస్సు తప్పు వున్న, ఫోటోలు బ్లర్ గావున్నవారు ఫారంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గంథ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గంథ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ ఇన్‌ఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, మువ్వ రంగ సాయి యాదవ్, గాయం రామిరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం కృష్ణారెడ్డి, కోటపాటి శేషయ్య, బలసాని కోటయ్య, కూడలి రోశయ్య, కూడలి దశరథ, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కుందురు నరసింహారెడ్డి, దోసపాటి వెంకట నరసయ్య మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరాలపై దాడి



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పెద్ద దాసర్లపల్లి గ్రామంలో శనివారం కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం తెలుసుకున్న హనుమంతునిపాడు ఎస్సై.పి. శివనాగరాజు తన సిబ్బందితో కలసి కోడిపందాల స్థావరాలపై దాడి చేసి ఐదుగురిని వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 10,820/- రూపాయలు మరియు ఒక పందెంకోడిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ హెచ్ఎంపాడు మండల పరిధిలోని పేకాట,కోడి పందాలు,అక్రమ మద్యం, గుట్కా, జూదం, అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే వెంటనే 100కు లేదా మరియు ఈ నెంబర్ 9121102211 కు తెలియజేయగలరన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు 13 వాటర్ క్యాన్లు పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పిటికాయగుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు 13 వాటర్ క్యాన్లను శనివారం పంపిణీ చేశారు.1992-93 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పి. బాలయ్య, ఎన్ శివశంకర్ రెడ్డి, వారి మిత్ర బృందం కలిసి తాము చదివిన పాఠశాలకు సహకారమందించాలన్న ఉద్దేశ్యంతో వాటర్ క్యాన్లను ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ వీ రమణారెడ్డి, ఎంపీటీసీ ఎం. శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగు చేసిన ప్రతి పంటకి ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి జి. వెంకటస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో రబి సీజన్ 2023 సంవత్సర కాలంలో రైతు సోదరులు సాగు చేసిన అన్ని రకాల పంటలకు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు మినుము వరి బొబ్బర పొగాకు సెనగ మిరప మొదలగు పంటలు సాగు చేసి ఉన్నారని ఈ పంటలకు ఈ క్రాఫ్ నమోదు చేయించడం వలన ప్రకృతి వైపరీత్యాలు మరియు ఇతర కారణాల వలన పంట నష్టం మరియు, పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు వీలుఉంటుందని తెలియజేశారు. మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటల సాగులో జాగ్రత్త వహించాలని రైతు సోదరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటస్వామితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ శంకుస్థాపన

విశాలాంధ్ర-వెలిగండ్ల : వాటర్ ట్యాంకు నిర్మించేందుకు భూమి పూజ నిర్వహించారు. శనివారం మండలంలోని గోకులం గ్రామంలో 35.80తో జిల్లాలపాడు గ్రామానికి 34.60 లక్షల రూపాయలతో ప్రజల దాహార్తిని తీర్చేం దుకు వైసీపీ ప్రభుత్వం ఆ గ్రామానికి వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు నాగూర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అధికమించేందుకు ఇంటింటికి మంచి నీటిని కల్పించే ఉద్దేశంతో కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ నీ గ్రామ ప్రజలు కోరగా వెంటనే మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జ్ మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, యేలిక నారాయణ, యువత అధ్యక్షులు నాని, కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు మోటార్ బైకులు ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి గాయాలు



విశాలాంధ్ర-కొనకనమిట్ల : రెండు మోటార్ బైకులు ఎదురెదురుగా ఢీకొని వ్యక్తి మృతి చందగా మరొకరికి గాయాలైన సంఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి వద్ద మార్కాపురం ఒంగోలు ఎన్ హెచ్ ఐ ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకటరెడ్డి 58 మోటార్ బైక్ పై పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్ కి చెందిన మాలిక్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళ్తూ ఎదురుగా ఢీకొట్టడంతో వెంకటరెడ్డి కిందపడి తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందగా మాలిక్ కు గాయాలయ్యాయి మృతుడు వెంకటరెడ్డికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు సమాచారం తెలుసుకున్న పొదిలి సీఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో తర్లపాడు ఎస్సై సురేష్ పొదిలి ఎస్ఐ వెంకట సైదులు కొనకనమిట్ల ఏఎస్ ఐ గోపాల్ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పంచనామా నిమిత్తం మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హింసకు వ్యతిరేకంగా గొంతు విప్పి ప్రశ్నిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

విశాలాంధ్ర-పామూరు : సమాజంలో రోజురోజుకీ మహిళలపై పెరిగిపోతున్న హింసకు వ్యతిరేకంగా డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు హింస వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలి పారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో ఐద్వా మండల కమిటీసమావేశం జి. భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలు చిన్నారులపై జరుగు తున్న అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతు న్నాయని, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతు న్నదని, దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషా నికి ఒక అఘాయుత్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో వెలుగులోకి వస్తున్నది కొన్ని మాత్రమేనని, వాటిలో శిక్షలు పడుతున్నది ఐదు శాతం కూడా లేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అఘాయిత్యాలు మరింత పెరిగినట్లు అనేక సర్వేల్లో తెలుస్తు న్నదని అన్నారు. దీనికి ప్రధాన కారణం మహిళ లను వంటింటికే పరిమితం చేయాలంటున్న మను ధర్మ శాస్త్రం ఆధారంగా పాలన సాగించడమే కారణమని విమర్శించారు. దురాగతాలకు పాల్ప డిన దోషులకు కఠిన శిక్షలు వేయాల్సిన పాల కులు, వారిని జైల్ల నుంచి విడుదల చేస్తూ శునకా నందం పొందుతు న్నారని విమర్శిం చారు. స్వయానా ప్రభుత్వాధినేతలే దోషులకు అన్ని విధాలా అండగా ఉండటం హింస పెరగటానికి మరింత కారణమవుతున్నదని అన్నారు. క్రీడా నైపు ణ్యంతో ప్రపంచ క్రీడా వేదికలో దేశ కీర్తి కిరీటాలు నిలిపిన రెజ్లింగ్ మహిళా క్రీడాకారులు తమపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ అఘాయి త్యానికి పాల్పడ్డారని ఢిల్లీ నడివీధుల్లో నెలల తరబడి నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఇంతవరకు ఆ దోషం ప్రభుత్వం అరెస్టు చేయ లేదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ ఘటన, ఉన్నావ్ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని ఖతువా లాంటి అనేక సంఘటనలు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరుగుతున్నాయని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- వై పాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఛిద్రమైపోతున్న ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును సరైన మార్గంలో పెట్టి, దిశా నిర్దేశం చేయగల నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, అధికార ప్రతినిధి గూడూరీ ఎరీక్షన్ బాబు అన్నారు. మండలంలోని పుచ్చకాయలపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందా అని అన్నారు. వైఏపీ నీడ్స్ జగన్ పేరుతో రూ.40కోట్ల ఖర్చుపెట్టి జగన్ రెడ్డి రంగుల రంగుల పాంప్లెట్లకు ప్రజల సొమ్మును ఖర్చు పెడుతున్నాడని విమర్శించారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపాడని, అనేక ఘటనలలో దళితులపై దాడులు చేసినందుకు మళ్లీ జగన్ గెలిపించాలా అని ప్రశ్నించారు. దళితుల సంక్షేమానికి అండగా ఉన్న 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసినందుకు గెలిపించాలా అని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి టిడిపి అధికారంలోకి రావా ల్సిన ఐక్యతను వివరించి, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే మేనిఫెస్టో వివరించారు. మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసిలు జడ్డ రవి , గుమ్మా గంగరాజు, బి. చర్లోపల్లి, గుండంచర్ల, సర్పంచులు ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఇండ్ల రామ కృష్ణారెడ్డి, దేవరాజు గట్టు ఎంపిటిసి దండా వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెన్నా వెంకట రెడ్డి, పిన్నిగా వెంకట సుబ్బయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PEDDISETTY ANITHA** (Old Name), W/o. PEDDISETTY RAMESH BABU, R/o. D.No.8-450, Bungabavi Street, Singarayakonda, Prakasam District - 523101, Andhra Pradesh, have changed my name to **RAJU ANITHA.** Hereafter my name is known as **RAJU ANITHA** for all purposes.

18న నియోజకవర్గ రైతు సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఈ నెల 18న కొనకనమిట్లలో జరగను న్న నియోజకవర్గ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మహాసభలను విజయ వంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి అధ్యక్షులు దేవేండ్ల శ్రీనివాస్ మార్కాపురం సీపీఐ ఇన్‌ఛార్జ్ అన్యానాశ్రయాలు పిలుపునిచ్చారు శుక్రవారం రాత్రి మండలంలోని మంగాపురంలో జరిగిన సీపీఐ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పివి కొండయ్య సీపీఐ మండల కార్యదర్శి కే కోటేశ్వరరావు నాయకులు వెంకటనారాయణ రెడ్డి తిరుపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మరియు హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి సహకారంతో ఎలికవారిపల్లి, కిచ్చంపల్లి గ్రామాలలో ఓవర్ హెడ్ ట్యాంక్ మరియు ఇంటింటికి వాటర్ సప్లయ్ వాటికి 40 లక్షలు రూపాయల వ్యయంతో తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్‌ఛార్జ్ కస్తాల బాలాజీ మరియు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో శాంక్షన్ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించడం జరిగింది. సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, ఎలుక తిరుపతయ్య, వెంకట కొండయ్య, గ్రామ ప్రజలు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుపానుపై అప్రమత్తం



- ఇప్పటికే జిల్లాపై తుపాను ప్రభావం
- మత్స్యకారులకు వేటకు వెళ్ళొద్దని ఆదేశాలు
- 4,5 తేదీల్లో పాఠశాలలకు సెలవు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- తీర, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- మిచౌంగ్ తుపానుపై అధికారులను ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-ఒంగోలు : మిచౌంగ్ తుఫాను వలన జిల్లాలో ఎలాంటి ప్రాణ మరియు ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యోగులెవరికీ సెలవులు ఇవ్వకుండా యంత్రాంగం మొత్తాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ తుఫాను ప్రభావం, వివిధ జిల్లాలలోని పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి శనివారం కోస్తా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శ్రీ. కె.శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం సన్నద్ధమైన తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. అనంతరం వివరాలను కలెక్టర్ మీడియాకు తెలిపారు. మిచౌంగ్ తుఫాను నెల్లూరు - మచిలీపట్నం మధ్య 5వ తేదీన తీరందాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు చెప్పారు. తీరాన్నిదాటే సమయంలో గంటలకు 90-105 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించినందున రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత శాఖలను అప్రమత్తం చేశామన్నారు. అవసరమైన ప్రొక్లెయిన్లను అందుబాటులో ఉంచామన్నారు. త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా నీటి ట్యాంకులను ముందస్తుగానే నింపి పెట్టుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

పాఠశాలలకు సెలవు :-

ఈ నెల 4,5 తేదీలలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. నాలుగో తేదీ అర్థరాత్రి నుంచి ఐదో తేదీ మధ్యాహ్నం వరకు ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ శాఖ డి.పి.ఎం. ఆధ్వర్యంలో కలెక్టరేట్లో 24 గంటలూ పనిచేసేలా 1077 నెంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

తీర, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి :-

జాలర్లు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా మత్స్య శాఖ ద్వారా శుక్రవారం రాత్రి నుంచే హెచ్చరికలు జారీ చేశామన్నారు. మత్స్యకార గ్రామాలలోని స్థానిక పెద్దల సహకారం కూడా తీసుకుని తుఫాను తీవ్రతపై జాలర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. తుఫాను తీరానికి సమీపిస్తున్న సమయంలో సముద్ర నీటి మట్టం సుమారు ఒకటిన్నర మీటరు పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తీరప్రాంత మండలాలలో సురక్షితంగా ఉన్న 27 తుఫాను షెల్టర్లను వినియోగించు కోబోతున్నట్లు చెప్పారు. వీటిలో కొత్తపట్నం మండలంలో 15 ఉన్నాయన్నారు. తీరప్రాంత మండలాలతోపాటు సమీప మండలాలలోని ప్రజలకు డిసెంబరు నెలకు సంబంధించిన రేషన్ సరుకులను యుద్ధప్రాతిపదికపైన అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు నగరంలోని పోతు రాజు కాలువ వెంట మరియు ఇతర చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువ వెంట మరియు ఇతర లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను కూడా ప్రత్యేక షెల్టర్లకు తరలించి తుఫాను తీవ్రత తగ్గే వరకు అవసరమైన ఆహారం కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల నిర్వహణ, తుఫాను సంబంధిత ఖర్చుల కోసం టి.ఆర్.-27 క్రింద వినియోగించు కోవడానికి జిల్లాకు ఒక కోటి రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

2500 హెక్టార్లలో కోత దశలో వరి :-

జిల్లాలో 2500 హెక్టార్లలో వరి పంట కోత దశకు వచ్చిందని, నష్ట నివారణపై రైతులకు జాగ్రత్తలు సూచించామని కలెక్టర్ చెప్పారు. ఈ తుఫాను వల్ల పంటలకు నష్టం వాటిల్లితే తక్షణమే అంచనా వేసి బాధితులకు పరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. సి.ఎస్. నిర్వహించిన సమావేశంలో డి.ఎం. హెచ్.ఓ. శ్రీమతి రాజ్యలక్ష్మి, ఏ.పి.సి.పి.డి. సి.ఎల్. ఎస్.ఈ. సత్యనారాయణ, ఆర్.డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, డి.పి.ఓ నారాయణ రెడ్డి, మత్స్యశాఖ జె.డి. చంద్ర శేఖర్ రెడ్డి, డి.టి.సి. ఆర్. సుశీల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఆర్అండ్‌బి ఎస్.ఈ. దేవానందం, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, విపత్తుల శాఖ డి.పి.ఎం. మాధురి, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, పశుసంవర్థక శాఖ డి.డి. కాలేషా, ఒంగోలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హౌసింగ్ ఇఇగా దాశరధి శర్మ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మార్కాపురం : డివిజన్ గృహ నిర్మాణ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ (ఇఇ)గా దాశరథి శర్మ శనివారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఉప కార్యనిర్వహక ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌లు మెగా కంప్లీషన్ డ్రైవ్ మీద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఫిబ్రవరి నాటికి 5 లక్షల గృహాలను ప్రారంభించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అదేశించటం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా మార్కాపురం డివిజన్ పరిధిలో 6,669 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యాలను నిర్ణయిం చటం జరిగిందని తెలిపారు. ఈ గృహాలను పూర్తి చేసేందుకు మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని లక్ష్యాలను పూర్తి చేయాలని సహాయక ఇంజనీర్లను ఆదేశించారు. శనివారం డివిజన్ కార్యాలయంలో ఉప కర్యనిర్వాహక ఇంజనీర్లకు అసిస్టెంట్ ఇంజనీర్లకు కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కాపురం డిఈ పవన్ కుమార్, గిద్దలూరు డిఈ ఖదీర్ బాషా, వై పాలెం డిఈ సురేష్ మరియు సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు దివ్యాంగుల సంస్థ భరోసా

విశాలాంధ్ర-కనిగిరి : తల్లిదండ్రులు లేని అనాధ చిన్నారులకు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అండగా నిలిచింది. కనిగిరి 9వ వార్డు మసీద్ బజారులో షేక్ మున్ని అనే మహిళ అనారోగ్యంతో మరణించడంతో ఆమెకు ఉన్న ఇద్దరు పిల్లలు షేక్ నజియా, నాగూర్ భాషలకు శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొసపాటి నరసయ్య చిన్నారులకు బట్టలు నగదు అందజేశారు. కాశిరెడ్డి కాలనీకి చెందిన మరో అనాధ కల్వకోటి అంకయ్యకు బట్టలు, నగదు అందజేశారు. చిన్నారులను మానసికంగా కృంగిపోవద్దని మనో ధైర్యంగా అక్షరమే ఆ విధంగా మలుచుకోవాలని, ఆదర్శంగా జీవించాలని అన్నారు. ఈ చిన్నారులకు సమాజం అండగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరి వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్ సభ్యులు షేక్ నాగూర్ బి, మద్దిశెట్టి భారతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం గుడిపాడు సచివాలయం పరిధిలో కోచెర్ల మల్లికార్జున ఇటీవల సహజంగా మరణించారు. వైయస్సార్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చుల కోసం రూ.10వేలు గుడిపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ దామిరెడ్డి నాగేంద్రరెడ్డి నామిని కోచెర్ల శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొనటం జరిగింది.

నేడు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ప్రధమ మహాసభ

విశాలాంధ్ర-కనిగిరి : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో మార్కాపురం డివిజన్లోని కనిగిరి పొదిలి సబ్ డివిజన్స్ ప్రథమ మహాసభ ఆదివారం కనిగిరిలో జరుగుతుందని రాష్ట్ర సహాయ కార్యదర్శి మీరావలి శనివారం తెలిపారు. ఈ ప్రథమ మహాసభలో ఉద్యోగం ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు భవిష్యత్తు కార్యాచరణ పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. నూతన బ్రాంచ్ ఏర్పాటుతో భద్రతా పాటు ఉద్యోగుల ప్రణాళికకు వంద రూపాయలు అని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 20 కుటుంబాలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గుండ్రెడ్డి పల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో వైసీపీని టీడీపీలో చేరిన దూదేకుల నరసింహులు, జమాల్, సిద్దయ్య, పెద్ద జమాల్, చిన్న జమాల్, కాశయ్య, ఉస్సేన్, నరసింహులు, బుడ్డోడు, పాశ్చవలి, రెండవ జమాల్, జమాల్ మరియు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

స్త్రీల మీద హింసకు తావులేదు



విశాలాంధ్ర-ముండ్లమూరు : సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని స్త్రీల మీద హింసకు తావు లేదని వైకేపీ ఏ పీ.యం ఎం. హనుమంతరావు అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో శనివారం గ్రామ సంఘ అధ్యక్షులు, వివో ఏ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా ఉద్యోగాలలో ప్రస్తుత ప్రభుత్వం పురుషులతో పాటు స్త్రీలకు సమానంగా ఇస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద నిరుపేదలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకెపి సీసీ లు మోహనరావు, గురవయ్య, డేవిడ్, అకౌంటెంట్ మార్తమ్మ, సంఘాల మహిళలు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలో రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర-శింగరాయకొండ : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల మీద హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని టీడీపీ అధికారం లోకి రాగానే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే స్వామి పేర్కొన్నారు. శనివారం శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నింటిని నిర్లక్ష్యం చేసి రాజకీయంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన పార్టీ టీడీపీ ప్రభుత్వమే అని అన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి గడపకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే పిలుపుతో ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల శింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు చందానిబాషా, కూనపురెడ్డి సుబ్బారావు, బ్రహ్మయ్య, పాకల సర్పంచి చంద్రశేఖర్, గాలి హరిబాబు, చౌదరి, శ్రీను, శ్రీనివాసులు, మల్లికార్జున, బాబు రావు, నాగేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

9 లోగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల 9వ తేదీలోగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ కుక్కమూడి దాసు అన్నారు. మండలంలోని 84,85, 86,87,88,89 పోలింగ్ స్టేషన్లను ఆయన శనివారం పరిశీలించారు. కొత్తగా ఓటుహక్కు పొందడానికి ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, చనిపోయినవారిని తొలగించడానికి ఫారం..7, పేర్లు,వయస్సు తప్పు వున్న, ఫోటోలు బ్లర్ గావున్నవారు ఫారంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గంధ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి గంధ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ ఇన్‌ఛార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆ దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ముప్వ రంగ సాయి యాదవ్, గాయం రామిరెడ్డి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, గాయం కృష్ణారెడ్డి, కోటపాటి శేషయ్య, బలసాని కోటయ్య, కూడలి రోశయ్య, కూడలి దశరథ, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, కుందురు నరసింహారెడ్డి, దోసపాటి వెంకట నరసయ్య మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోడి పందాల స్థావరాలపై దాడి



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని పెద్ద దాసర్లపల్లి గ్రామంలో శనివారం కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం తెలుసుకున్న హనుమంతునిపాడు ఎస్సై.పి. శివనాగరాజు తన సిబ్బందితో కలసి కోడిపందాల స్థావరాలపై దాడి చేసి ఐదుగురిని వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 10,820/- రూపాయలు మరియు ఒక పందెంకోడిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ హెచ్ఎంపాడు మండల పరిధిలోని పేకాట,కోడి పందాలు,అక్రమ మద్యం, గుట్కా, జూదం, అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే వెంటనే 100కు లేదా మరియు ఈ నెంబర్ 9121102211 కు తెలియజేయగలరన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు 13 వాటర్ క్యాన్లు పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పిటికాయగుళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు 13 వాటర్ క్యాన్లను శనివారం పంపిణీ చేశారు.1992-93 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పి. బాలయ్య, ఎన్ శివశంకర్ రెడ్డి, వారి మిత్ర బృందం కలిసి తాము చదివిన పాఠశాలకు సహకారమందించాలన్న ఉద్దేశ్యంతో వాటర్ క్యాన్లను ప్రధానోపాధ్యాయులు ఎన్ భాస్కర్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ వీ రమణారెడ్డి, ఎంపీటీసీ ఎం. శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగు చేసిన ప్రతి పంటకి ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరి

మండల వ్యవసాయ అధికారి జి. వెంకటస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో రబి సీజన్ 2023 సంవత్సర కాలంలో రైతు సోదరులు సాగు చేసిన అన్ని రకాల పంటలకు ఈ క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు మినుము వరి బొబ్బర పొగాకు సెనగ మిరప మొదలగు పంటలు సాగు చేసి ఉన్నారని ఈ పంటలకు ఈ క్రాఫ్ నమోదు చేయించడం వలన ప్రకృతి వైపరీత్యాలు మరియు ఇతర కారణాల వలన పంట నష్టం మరియు, పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు వీలుఉంటుందని తెలియజేశారు. మిచౌంగ్ తుఫాను నేపథ్యంలో రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటల సాగులో జాగ్రత్త వహించాలని రైతు సోదరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటస్వామితో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ శంకుస్థాపన

విశాలాంధ్ర-వెలిగండ్ల : వాటర్ ట్యాంకు నిర్మించేందుకు భూమి పూజ నిర్వహించారు. శనివారం మండలంలోని గోకులం గ్రామంలో 35.80తో జిల్లాలపాడు గ్రామానికి 34.60 లక్షల రూపాయలతో ప్రజల దాహార్తిని తీర్చేం దుకు వైసీపీ ప్రభుత్వం ఆ గ్రామానికి వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేసింది. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నాయకులు నాగూర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అధికమించేందుకు ఇంటింటికి మంచి నీటిని కల్పించే ఉద్దేశంతో కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ నీ గ్రామ ప్రజలు కోరగా వెంటనే మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జ్ మెమోరి యల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, యేలిక నారాయణ, యువత అధ్యక్షులు నాని, కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు మోటార్ బైకులు ఢీకొని వ్యక్తి మృతి మరొకరికి గాయాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : రెండు మోటార్ బైకులు ఎదురెదురుగా ఢీకొని వ్యక్తి మృతి చందగా మరొకరికి గాయాలైన సంఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి వద్ద మార్కాపురం ఒంగోలు ఎస్ హెచ్ ఐ ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకటరెడ్డి 58 మోటర్ బైక్ పై పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా మధ్యప్రదేశ్ కి చెందిన మాలిక్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ పై వెళ్తూ ఎదురుగా ఢీకొట్టడంతో వెంకటరెడ్డి కిందపడి తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందగా మాలిక్ కు గాయాలయ్యాయి మృతుడు వెంకటరెడ్డికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు సమాచారం తెలుసుకున్న పొదిలి సీఐ రాఘవేంద్ర ఆధ్వర్యంలో తర్లపాడు ఎస్సై సురేష్ పొదిలి ఎస్ఐ వెంకట సైదులు కొనకనమిట్ల ఏఎస్ ఐ గోపాల్ కృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పంచనామా నిమిత్తం మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

హింసకు వ్యతిరేకంగా గొంతు విప్పి ప్రశ్నిద్దాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

విశాలాంధ్ర-పామూరు : సమాజంలో రోజురోజుకీ మహిళలపై పెరిగిపోతున్న హింసకు వ్యతిరేకంగా డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు హింస వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి తెలి పారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో ఐద్వా మండల కమిటీసమావేశం జి. భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలు చిన్నారులపై జరుగు తున్న అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతు న్నాయని, క్రైమ్ రేటు విపరీతంగా పెరుగుతు న్నదని, దేశంలో ఏదో ఒక మూల ప్రతి నిమిషా నికి ఒక అఘాయిత్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో వెలుగులోకి వస్తున్నది కొన్ని మాత్రమేనని, వాటిలో శిక్షలు పడుతున్నది ఐదు శాతం కూడా లేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అఘాయిత్యాలు మరింత పెరిగినట్లు అనేక సర్వేల్లో తెలుస్తు న్నదని అన్నారు. దీనికి ప్రధాన కారణం మహిళ లను వంటింటికే పరిమితం చేయాలంటున్న మను ధర్మ శాస్త్రం ఆధారంగా పాలన సాగించడమే కారణమని విమర్శించారు. దురాగతాలకు పాల్ప డిన దోషులకు కఠిన శిక్షలు వేయాల్సిన పాల కులు, వారిని జైల్ల నుంచి విడుదల చేస్తూ శునకా నందం పొందుతు న్నారని విమర్శిం చారు. స్వయానా ప్రభుత్వాధినేతలే దోషులకు అన్ని విధాలా అండగా ఉండటం హింస పెరగటానికి మరింత కారణమవుతున్నదని అన్నారు. క్రీడా నైపు ణ్యంతో ప్రపంచ క్రీడా వేదికలో దేశ కీర్తి కిరీటాలు నిలిపిన రెజ్లింగ్ మహిళా క్రీడాకారులు తమపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ అఘాయి త్యానికి పాల్పడ్డారని ఢిల్లీ నడివీధుల్లో నెలల తరబడి నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేశారు. ఇంతవరకు ఆ దోషం ప్రభుత్వం అరెస్టు చేయ లేదని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ ఘటన, ఉన్నావ్ ఘటన జమ్మూ కాశ్మీర్‌లోని ఖతువా లాంటి అనేక సంఘటనలు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో జరుగుతున్నాయని తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- వై పాలెం టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్దారవీడు : ఛిద్రమైపోతున్న ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును సరైన మార్గంలో పెట్టి, దిశా నిర్దేశం చేయగల నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, అధికార ప్రతినిధి గూడూరీ ఎరీక్షన్ బాబు అన్నారు. మండలంలోని పుచ్చకాయలపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, రాష్ట్రాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందా అని అన్నారు. వైఎపీ నీడ్స్ జగన్ పేరుతో రూ.40కోట్ల ఖర్చుపెట్టి జగన్ రెడ్డి రంగుల రంగుల పాంప్లెట్లకు ప్రజల సొమ్మును ఖర్చు పెడుతున్నాడని విమర్శించారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపాడని, అనేక ఘటనలలో దళితులపై దాడులు చేసినందుకు మళ్లీ జగన్ గెలిపించాలా అని ప్రశ్నించారు. దళితుల సంక్షేమానికి అండగా ఉన్న 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసినందుకు గెలిపించాలా అని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి టిడిపి అధికారంలోకి రావాల్సిన ఐక్యతను వివరించి, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అమలు చేసే మేనిఫెస్టో వివరించారు. మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పిటిసిలు జడ్డ రవి , గుమ్మా గంగరాజు, బి. చర్లోపల్లి, గుండంచర్ల, సర్పంచులు ఆకుమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఇండ్ల రామ కృష్ణారెడ్డి, దేవరాజు గట్టు ఎంపిటిసి దండా వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెన్నా వెంకట రెడ్డి, పిన్నిగా వెంకట సుబ్బయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PEDDISETTY ANITHA** (Old Name), W/o. PEDDISETTY RAMESH BABU, R/o. D.No.8-450, Bungabavi Street, Singarayakonda, Prakasam District - 523101, Andhra Pradesh, have changed my name to **RAJU ANITHA.** Hereafter my name is known as **RAJU ANITHA** for all purposes.